ఘనంగా దుర్గామాత విగ్రహాల ఊరేగింపు

సిర్గాపూర్ : దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

న్యాల్‌కల్: దుర్గాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

న్యాల్‌కల్/జిన్నారం/సిర్గాపూర్, అక్టోబర్ 25 : దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. మండలంలోని హద్నూర్ గ్రామంలోని మహాంకాళి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో అలకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. జిన్నారం, గడ్డపోతారం గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనాలకు తరలించారు.

నాగల్‌గిద్దలో..

నాగల్‌గిద్ద,అక్టోబర్ 25 : తొమ్మిది రోజులు పాటు భక్తులు పూజలు అందుకున్న దుర్గమాత నిమజ్జనాన్ని బుధవారం భక్తి శ్రద్ధతో నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. యువకులు కోలాలం ఆడుతూ నృత్యం చేస్తు సందడి చేశారు. రథానికి అడుగడుగునా మహిళలు మంగళహారతు లు పట్టారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.

కంగ్టిలో..

కంగ్టి, అక్టోబర్ 25 : మండలకేంద్రమైన కంగ్టితో పాటు తడ్కల్ తదితర గ్రామాల్లో బుధవారం ఘనంగా దుర్గామాత విగ్రహ నిమజ్జనం కొనసాగింది. ఈసందర్భంగా గ్రామంలో ఊరేగింపుగా నిర్వహించారు. అంతకుముందు యువకులు భాజభజంత్రీలు, నృత్యాలతో అమ్మవారిని తరలించారు.అనంతరం గ్రామపొలిమెరలో ఉన్న చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కంగ్టిలోని పోచమ్మ ఆలయం వద్ద మహిళలు బోనాలను సమర్పించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన పిల్లలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

ఆర్సీపురంలో అమ్మవారి విగ్రహం ఊరేగింపు, వేలంలో దక్కించుకున్న అమ్మవారి చీరను అందజేస్తున్న నిర్వాహకులు

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం,అక్టోబర్ 25: అమ్మవారి నిమజ్జనాన్ని ఆయా మండపాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆర్సీపురం, భారతీనగర్ డివిజన్‌లతో పాటు తెల్లాపూర్ మున్సిపాలిటీలో అమ్మవారి నిమజ్జనోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆర్సీపురం డివిజన్‌లోని మల్లికార్జుననగర్‌కాలనీలో దుర్గాభవానీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి సన్నిధిలో అమ్మవారి చీరను వేలం వేయగా, పవన్ కుమార్ రూ.80వేలకు దక్కించుకోగా, అమ్మవారి కరెన్సీ దండను రాజ సూర్య ప్రభ రూ.75వేలకు దక్కించుకున్నారు.

మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్

ఝరాసంగం, అక్టోబర్ 25 : జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ఎల్గోయి గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓంప్రకాశ్‌పాటిల్, ఉపసర్పంచ్ సునీతా రమేశ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజీమ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సునీతాలక్ష్మారెడ్డికి బీఫామ్ అందజేయడంపై నేతల సంబురాలు

హత్నూరలో స్వీట్లు పంచుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

హత్నూర, అక్టోబర్ 25 : నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీతాలక్ష్మారెడ్డిని ప్రకటిస్తూ సీఎం కేసీఆర్ బుధవారం బీఆర్ఎస్ పార్టీ బీఫామ్ అందజేయడంతో హత్నూరలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్ కార్మికవిభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి పార్టీ బీఫామ్ అందజేయడం శుభపరిణామన్నారు. నాయకులు గొల్లయాదయ్య, మల్లేశం, నర్సింహులు, ఎల్లయ్య, పెంటయ్య, రామస్వామి, యాదగిరి, సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, నరేందర్ పాల్గొన్నారు.

నేడు జహీరాబాద్‌లో ఎన్నికల ప్రచారం

జహీరాబాద్, అక్టోబర్ 25 : జహీరాబాద్ మండలంలో నేడు ఎన్నికల ప్రచారం నిర్వహి స్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు అల్గోల్, 10.30 గంటలకు కొత్తూర్(బి) 12 గంటలకు దిడ్గి గ్రామంలో , 2.30 గంటలకు మదులైతండా, 4 గంటలకు గోవింద్‌పూర్, 5.30 గంటలకు హోతి(బి) గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు హాజరుకావాలన్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మరు..

మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్

మునిపల్లి : బుసారెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి శశికుమార్

మునిపల్లి, అక్టోబర్ 25 : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ అబద్ధపు పథకాలను ప్రజల ముందుకు కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తుందని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మేస్థితిలో లేరని మునిపల్లి మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బుసారెడ్డిపల్లిలో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి

సిర్గాపూర్, అక్టోబర్ 25 : ఎన్నికల దృశ్యా నిబంధనలకు కట్టుబడి ఉండాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కడ్పల్, ఖాజాపూర్ గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి పోలీసు అధికారులు సిబ్బంది కవాతు నిర్వహించారు. స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ రాబోయో సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. సిర్గాపూర్ ఎస్సై మహిపాల్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ తుకారం సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది ఉన్నారు.

సిర్గాపూర్ : కడ్పల్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఖేడ్ డీఎస్పీ, ఎస్సై మహిపాల్‌రెడ్డి

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలుపుతున్నన గుమ్మడిదల మండల బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల,అక్టోబర్25: పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, కొత్తపల్లి సంతోష్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్, సర్పంచ్‌లు ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, మురళి, పలు గ్రామాల ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఏడుపాయలకు పాదయాత్ర

ఏడుపాయలకు పాదయాత్ర చేస్తున్న వావిలాల గ్రామ యువకులు

జిన్నారం, అక్టోబర్ 25 :పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్‌రెడ్డి మూడో సారి గెలవాలని కోరుతూ వావిలాల గ్రామ యువకులు ఏడుపాయల దుర్గామాత ఆలయానికి బుధవారం పాదయాత్ర చేపట్టారు. గ్రామానికి చెందిన ఇరవై మంది యువకులు చేపట్టిన పాదయాత్రను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, ఉపసర్పంచ్ నవనీత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. పాదయాత్ర చేపట్టిన వారిలో పరశురామ్, నరేశ్‌చారి, సురేందర్ రెడ్డి, సతీశ్, అశోక్, బండి ప్రభాకర్, సుధాకర్, నవీన్, కృష్ణ, కుమ్మరి కృష్ణ ఉన్నారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సతీశ్, సురేందర్‌రెడ్డి, నగేశ్, ప్రభాకర్, మహేశ్, అశోక్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.